# జాతీయ రహదారులు, జలమార్గాలు

1. ఆంధ్రప్రదేశ్‌లోని కింది రహదారి 'స్వర్ణచతు ర్భుజి'లో భాగం?

ఎ) హైద్రాబాద్-కర్నూలు

బి) హైద్రాబాద్-నాగపూర్

సి) హైద్రాబాద్-విజయవాడ

డి) తడ-ఇచ్ఛాపురం

**సమాధానం : డి**

తడ-ఇచ్ఛాపురం మార్గం ఐదో నంబర్ జాతీయ రహదారి (చెన్నై-కలకత్తా)లో భాగం. స్వర్ణచతుర్భుజి నాలుగు ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలైన ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతాలను కలిపే జాతీయ రహదారుల మార్గం. ఉత్తర-దక్షిణ, తూర్పు-పశ్చిమ కారిడార్లు, స్వర్ణ చతుర్భుజి NHDPలో భాగం. ఉత్తర-దక్షిణ కారిడార్ శ్రీనగర్ - కన్యాకుమారిలను, తూర్పు-పశ్చిమ కారిడార్ పోర్‌బందర్-సిల్చేర్‌లను కలుపుతోంది.

2. భారతదేశంలోని మొత్తం రహదారి వ్యవస్థ పొడవులో జాతీయ రహదార్ల వాటా ఎంత?

ఎ) 1 శాతం

బి) 2 శాతం

సి) 5 శాతం

డి) 10 శాతం

**సమాధానం : బి**

భారతదేశంలో జాతీయ రహదార్ల పొడవు సుమారుగా 65,000 కి.మీ. మొత్తం రహదారి వ్యవస్థలో ఇది కేవలం 2 శాతం మాత్రమే. కానీ రహదారుల భాగంలో జాతీయ రహదారుల వాటా సుమారుగా 60 శాతం. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్ళే జాతీయ రహదార్లను జాగ్రత్తగా పరిశీలించి గుర్తుంచుకోవాలి.

3. భారతదేశంలో కింద సూచించిన ఏ జలమా ర్గాన్ని జాతీయ జలమార్గంగా గుర్తించారు?

ఎ) అలహాబాద్-హాల్దియా

బి) కొల్లమ్-కొట్టాపురం

సి) చర్ల-రాజమండ్రి

డి) పైవన్నీ

**సమాధానం : డి**

4. భారతదేశంలో కింది ప్రధాన రేవు పట్టణాన్ని 'వేలాతరంగరేవు పట్టణం' (Tidal port) గా పిలుస్తారు?

ఎ) కాండ్లా          బి) కొచ్చిన్

సి) తుటికార్న్          డి) పారదీప్

**సమాధానం : ఎ**

గుజరాత్ తీరంలోని కాండ్లా రేవు పట్టణం క్రీక్ (తీరకయ్య) వద్ద ఉంది. ఈ కయ్య ద్వారా వేలాతరంగాలు తీరాన్ని తాకుతూ రేవులో పూడిక లేకుండా చేస్తాయి. ఈ సహజసిద్ధ క్షాళనాప్రక్రియ కారణంగా 'కాండ్లా'ను వేలాతరంగ రేవుపట్ట ణంగా పిలుస్తారు.

## పరిశ్రమలు – ముఖ్య కేంద్రాలు

**ఇనుము, ఉక్కు**

జంషెడ్‌పూర్, బొకారో, భిలాయ్, దుర్గాపూర్, బర్న్ పూర్, రూర్కెలా, భద్రావతి, సేలం, విశాఖపట్నం, తొరంగల్.

**సిమెంట్**

కట్ని, సాత్నా, లఖేరి, పోర్‌బందర్, గుల్బర్గా, బసంత్‌నగర్, మంచిర్యాల, యర్రగుంట్ల, మధు కరణి.

**నూలు వస్త్రాలు**

ముంబై, నాసిక్, జల్‌గావ్, షోలాపూర్, ఎయిత్‌మాల్, అహ్మదాబాద్, వడోదరా, రాజ్‌కోట్, మధురై, సేలం, కోయంబత్తూరు, మోడినగర్, ఆగ్రా, కాన్పూర్, భిల్వారా.

**ఉన్ని వస్త్రాలు**

శ్రీనగర్, చురు, లూధియానా, జైపూర్, ముంబై.

**జనపనార**

రిస్రా, నైహతి, ఫోర్ట్ గ్లాస్టర్, సెరామ్‌పూర్, ధుబ్రి, కతిహార్, నెల్లిమర్ల, ఏలూరు.

**కాగితం**

నేపానగర్, హోషంగాబాద్, టిటాగుడ్, విక్రోలి, బల్లార్‌పూర్, దండేలి, బెళగొళ, రాజమండ్రి, భద్రాచలం (సారపాక)

**పెట్రోరసాయనాలు**

వడోదర, జామ్‌నగర్, మనాలి (చెన్నై), విశాఖ పట్నం, బోన్‌గాయిగావ్, హాల్దియా

### ముఖ్యాంశాలు

| ఖనిజాలు | ముఖ్య గనుల కేంద్రాలు |
|---|---|
| ఇనుము | బైలదిల్లా, గుర్‌మహసాని, నవముండి, దొనిమలై |
| రాగి | ఖేత్రి, మలాజ్‌ఖండ్, రక్కా |
| జింక్ | దరీబా |
| సీసం | జావార్ |
| బొగ్గు | ఝరియా, రాణిగంజ్, బొకారో, గిర్డి, టాల్చేర్, బలార్షా. |
| యురేనియం | జాడుగుడా |
| బంగారం | హట్టి |
| వజ్రాలు | పన్నా |
| బాక్సైట్ | కోరాపుట్, మింజిమల్లి. |
| రాతిఉప్పు | మండి |
| సముద్రపు ఉప్పు | మిథాపూర్ |
| చమురు | ముంబై హై, బేసిన్, గాంధార్, వాస్నా, లూనెజ్ బేసిన్, నహర్‌కతియా, రుద్రసాగర్, దిగ్బాయి, రవ్వ, నరసాపురం, నారిమన్నం. |